





శుక్రవారం 17-4-2026 పేజీలు : 7

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, ఏప్రిల్ 16:-

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు.కొందరు

మిగతా 6లో...



# గ్యాస్ కొరతతో సీడ్స్ పరిశ్రమలపై భారం

- గ్యాస్ ఇబ్బందులతో పరిశ్రమకు తప్పని తిప్పలు
- రానున్న రోజుల్లో కొన్ని పరిశ్రమలు మూసివేసే అవకాశాలు
- పరిశ్రమలలో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికులు వినతిరిగి వెళ్ళిపోతున్నారు
- వచ్చే వర్షాకాలం నాటికి రైతులపై భారీగానే భారం పడనుంది

8 లో..

మనోహరాబాద్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ): మెదక్ జిల్లా మనోహర మండలంలోని రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న సీడ్స్ పరిశ్రమలకు గ్యాస్ కొరతతో భారం పడనుందని సీడ్స్ పరిశ్రమ యజమాన్యాలు దిగులు చెందుతున్నారు. గ్యాస్ కొత్తతో ఇతర రాష్ట్రం నుంచి వచ్చి పని చేసుకుంటున్న కార్మికులు తిరిగి వెనుతిరిగి వెళ్ళిపోతున్నారు. పరిశ్రమలో గ్యాస్ ఉన్నట్లయితే సీడ్స్ ని డ్రై చేసి దాంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా చూసేవారమని సీడ్స్ పరిశ్రమ యజమాన్యాలు బాధపడుతున్నారు. గ్యాస్ కొరతతోనే ఇతర రోడ్లపై విత్తనాలు ఎండ పెట్టాల్సి వస్తుందని ఎప్పుడు వర్షం వచ్చినా ఏం జరుగునో అన్న ఇబ్బందులతో పరిశ్రమలను నడుపుతున్నామని యజమాన్యాలు గుర్తు చేస్తున్నారు. సీడ్స్ సంబంధించి మొక్కజొన్నలు ఎక్కువగా స్టాక్ పెట్టుకొని సీజన్ టైమ్ వస్తున్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలు పరిశ్రమల యజమాన్యాలు ఆవేదన చెందుతున్నారు. వచ్చే వర్షాకాలానికి రైతులకు సీడ్స్ అమ్మాలంటే కిలో వెనక 40 రూపాయలు పెరిగే...

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి గడపకూ చేరాలి

**శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి**

కల్హేర్. 16.ఏప్రిల్. ప్రజా జ్యోతిః

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ రైతువేదికలో నిర్వహించిన. కల్హేర్. సర్పంచ్ కోడి గంగారం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామము తండా ఏ వాడ కూడా అరత ఉండి ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవడానికి అందరికీ అవకాశం ఇస్తున్న ప్రభుత్వ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసాను ఇవ్వడం జరిగిందని గ్రామంలోని.మండలంలోని వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ..

మిగతా 2లో...



# రైల్వే విస్తరణ బాధితులకు అండగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**రామచంద్రాపురం :**

స్థానిక రైల్వే ట్రాక్ విస్తరణ పనుల కారణంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం ఆయన బండ్లగూడ ప్రాంతంలోని బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి, వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు.రైల్వే పనుల వల్ల నివాసాలు కోల్పోతున్నామని, తమకు ప్రభుత్వం నుండి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆశ్రయం కల్పించాలని బాధితులు ఈ సందర్భంగా ఎమ్మెల్సీని కోరారు. తక్షణమే తమకు ప్రత్యామ్నాయం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.బాధితుల పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి, వెంటనే రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను వారికి వివరించి, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ



గృహ నిర్మాణ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి గడపకూ చేరాలి

**శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి**

**కల్హే ర్. 16.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ రైతువేదికలో నిర్వహించిన. కల్హే ర్. సర్పంచ్ కోడి గంగారం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామము తండా ఏ వాడ కూడా అరత ఉండి ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవడానికి అందరికీ అవకాశం ఇస్తున్న ప్రభుత్వ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసాను ఇవ్వడం జరిగిందని గ్రామంలోని.మండలంలోని వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లోపెండింగ్లోఉన్న తాగునీరు, విద్యుత్, రహదారి.పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని సూచించారు.. కల్లేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవి గౌడ్. కల్హే ర్ ఎంపీడీవో హరినందన్ రావు, కృష్ణ.. ఎంఈఓ డి సురేష్.




తహసిల్దార్ కే శివ శ్రీనివాస్. అధికారులు ఉన్నతాధికారులు పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఉప సర్పంచ్లు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బురుగుల పోచయ్య. గైని దేవిదాస్. మల్దొడ్డి తుకారం. మహిపాల్ రెడ్డి. ఏం వీరశెట్టి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఆదేశం'. ఎంపీడీవో హరి నందన్ రావు

**కల్హే ర్. 16.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని మార్ది, బీబీపేట్ గ్రామాల్లో గురువారం ఎంపీడీవో హరినందన్ రావు పర్యటించారు.. పర్యటనలో భాగంగా అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్లు అందిస్తున్న సంతృప్తి చెందారు కానీ. తక్కువ సంఖ్యలో ఉపాధి కూలీ ఉండడం వలన అధిక మొత్తంలో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకంలో ఎక్కువ కూలీలను ఉపాధి హామీ కూలీల సంఖ్య ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఎంపీడీవో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అర్హులైన కూలీలందరికీ పని కల్పించాలని సూచించారు. కూలీల సంఖ్యను వెంటనే పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్క వ్యవసాయ కార్మికులు తమ హక్కుగా భావించి ఉపాధి హామీ పథకంలో చేరి మంచి ప్రయోజనాలు పొందాలని అలాగే ఉపాధి హామీ ద్వారా ఎంతో కొంత సంపాదించడానికి ఆస్కారం ఉంటుందని కావున ప్రతి




ఒక్కరు ఇంటి అవకాశం చదివినియోగం చేసుకోవాలని తెలిపారు స్థానిక సిబ్బందితో మాట్లాడుతూ..సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లను, సిబ్బందిని ఆదేశించారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన వారం రోజుల్లో ఇటుక బట్టి ఖాళీ చేయాలని నోటీసు జారీ

**ప్రభుత్వ భూమిలో అక్రమ ఇటుక బట్టి కథనానికి రెవెన్యూ స్పందన**

**కొండాపూర్ ప్రజా జ్యోతిః**

మండల పరిధిలోని సైదాపూర్ గ్రామ ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టి వ్యాపారం అనే కథనం ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించగా సంబంధిత రెవెన్యూ అధికారులు(జి పి ఓ ) ప్రభుత్వ భూములు అక్రమంగా ఇటుక బట్టి వ్యాపారం చేస్తున్న స్థలానికి వెళ్లి వారం రోజుల్లో


ప్రజాజ్యోతి
16 Apr 2026 - Page 2
ప్రభుత్వ భూమిలో అనుమతులు లేని ఇటుక బట్టి




ఇటుక బట్టి పూర్తిగా తీసివేయాలని నోటీసు జారీ చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు గారి పుట్టినరోజు సందర్భముగా మైనార్టీ సీనియర్ నాయకులు



మహమ్మద్ ఆబిద్ రాంబాబు గారికి వారి నివాసంలో శాలువాతో గజమాలతో సన్మానించి ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి ఉమర్ ఎండి హుస్సేన్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామస్థాయిలో ప్రజలకు సమస్యలపై వెంటనే పరిష్కారం చూపే విధంగా కార్యాచరణ సాగాలి

**ప్రతి పథకం ప్రజలకే చేరాలి**

**99 రోజుల కార్యాచరణలో వేగంగా అభివృద్ధి**

**ఎంపీడీవో వేణుగోపాల్**




**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99-రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండల సభను గురువారం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక, మండల కేంద్రం లో నిర్వహించారు. మండలంలోని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వైద్యనాథ్, ఎంపీడీవో వేణుగోపాల్, వ్యవసాయ అధికారి గణేష్, విద్యుత్ శాఖ పంచాయతీరాజ్ శాఖ అంగన్వాడి సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ మాట్లాడుతూ,"ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. గ్రామస్థాయిలో ప్రజలకు సమస్యలపై వెంటనే పరిష్కారం చూపే విధంగా కార్యాచరణ సాగాలి" అని స్పష్టం చేశారు. పథకాలపై వివరాలు వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు, అర్హుల గుర్తింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు వివరించారు.పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ,ప్రభుత్వ సహకారం వల్ల తమ జీవన ప్రమాణం మెరుగుపడిందని, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం లభించిందని తెలిపారు.అభివృద్ధే లక్ష్యం ప్రభుత్వ పథకాల అమలు, సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం అంశాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని అధికారులు తెలిపారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండలంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. సర్పంచులు శ్రీనివాస్ గౌడ్.రాంచేందర్ రెడ్డి,వినోద్ నాయక్. కృష్ణ. అనిల్. మహేశ్వరి. సరిత. రాధిక. వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీరసంగా ఉన్న ట్యాంక్‌కు నూతన జీవం

**- 12వ వార్డులో నీటి సమస్యకు పరిష్కారం**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**
నారాయణఖేడ్ పట్టణంలోని 12వ వార్డులో చాలా కాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు కౌన్సిలర్ షారుక్ ఖాన్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు, పనిచేయకుండా ఉన్న బోర్‌ను మరమ్మతులు చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ పనులు పూర్తి కావడంతో వార్డు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. గతంలో నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇప్పుడు ఉపశమనం పొందుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి, వెంటనే చర్యలు తీసుకున్న కౌన్సిలర్ షారుక్ ఖాన్ సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## హుగ్గేల్లీలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- ప్రారంభించిన హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి**

**జహీరాబాద్, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్):**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామంలో బుధవారం భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రఖ్యాత మెగూర్ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థులందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దృష్టి లోపాలతో బాధపడే వారు బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే నాణ్యమైన వైద్యం అందించేందుకు ఈ శిబిరం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తమ గ్రామంలోనే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, మందులు మరియు సలహాలు అందించేలా చొరవ తీసుకున్న సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి గారిపై స్థానిక ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజల ఆరోగ్యం పట్ల సర్పంచ్ చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి,వార్డు సభ్యులు నరేష్,రాసమ్మ నాయకులు నర్సింహులు, పాండురంగా రెడ్డి,రాములు, సిద్దారెడ్డి, పాండు ముదిరాజ్, మెగూర్ ఆసుపత్రి వైద్య బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క వాహనదారుడు తమ హక్కుగా భావించి రోడ్డు నియమాలు పాటించాలి

**ఎస్ఐ రవి గౌడ్. కల్హేర్**

**కల్హే ర్. 16.ఏప్రిల్. ప్రజా జ్యోతి :**
కల్హే ర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ఐ రవి గౌడ్ కోరారు. గురువారం కల్హేర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయంలో ప్రాణ రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. మోటర్ వెహికల్ ఆక్ట్ ప్రకారం చిన్న పిల్లలకు వాహనంలో నడిపించడానికి ఇవ్వరాదు ఒకవేళ వాహనం నడుపుతున్న సమయంలో పోలీసులకు కంటబడితే చట్టరీత్యా పిల్లలపై కేసు నమోదు చేస్తామని. డ్రంకెన్ డ్రైవ్ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు.. ప్రతి ఒక్కరూ నేను నా కుటుంబం నా వారు అని నినాదంతొ కుటుంబాన్ని రోడ్డుపాలు చేయకుండా



కాపాడవడానికి తమకు తామే రక్షించుకోవాలని ఏదైనా జరుగుతే కుటుంబం కష్టాల పాలవుతుంది అని గమనించగలరని వాన దారులకు హితోవు పలికారు.

## మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సమాఖ్య సమావేశం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో పట్టణ సమాఖ్య సమావేశం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్ తెలిపారు. గురువారం 3, 12, 13, 14ల వార్డులకు చెందిన మహిళా సంఘాలతో ఈ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ మరియు కౌన్సిలర్లు పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు తీసుకొని చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అలాగే తీసుకున్న రుణాలను సమయానికి చెల్లిస్తూ స్వయం సమృద్ధి సాధించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జె. వెంకట శివయ్య, మెప్మా టీఎంసీ అనిత, సమాఖ్య ఆర్పీలు, ఓబీలు



మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విషాదం.. వైద్యుల నిర్లక్ష్యంపై ఆరోపణలు

**రామచంద్రపురం**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ బీరంగూడ లోని తిరుమల ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. వివరాల ప్రకారం, వందనపురి కాలనీకి చెందిన హారిక (28) కడుపు నొప్పితో ఆసుపత్రికి వెళ్లింది. పరీక్షలు చేసిన వైద్యులు ఆమెకు తక్షణ శస్త్రచికిత్స అవసరమని సూచించారు. రాత్రి 8 గంటల సమయంలో ఆసుపత్రిలో చేరిన హారికకు,



మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యమే హారిక మరణానికి కారణమని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థితి ఉద్రిక్తంగా

రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహించారు. అయితే ఆపరేషన్ సమయంలో పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందినట్లు సమాచారశీ.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మారడంతో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం

## మనూర్ మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నిక

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**
మనూర్ మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నారాయణఖేడ్ టీఎన్జీఓ యూనిట్ జనరల్ సెక్రటరీ మిస్కిన్ తెలిపారు. గురువారం ఆయన అధ్యక్షతన ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



నర్మల సంతోష్, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీగా చి. సంతోష్, కోశాధికారిగా ఎం. సంగీత, జాయింట్ సెక్రటరీగా బి. కళావతి, స్పోర్ట్స్ సెక్రటరీగా నాందేవ్ ఎన్నికయ్యారు. అలాగే ఈసీ సభ్యులుగా నరేష్ చారి, శ్రీను

తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ జిల్లా ఫోరం జనరల్ సెక్రటరీ జె. రాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బాలు, పబ్లిసిటీ సెక్రటరీ సుభాష్ తదితరులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనూర్ మండల అధ్యక్షుడిగా రాథోడ్, రాజ్ కుమార్, గణపతి లను ఎన్నుకున్నారు.కమిటీ ఎన్నిక అనంతరం మండల ప్రత్యేక అధికారి రఘుబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ చేతుల మీదుగా టీ.పీ.ఎస్.సీ.ఎఫ్–2026 డైరీ మరియు టీ.పీ.ఎస్.డీ.ఎఫ్ సంగారెడ్డి జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

# వడదెబ్బ (హీట్ స్ట్రోక్) నుంచి రక్షణకు జాగ్రత్తలు మరియు డాక్టర్ సూచనలు

## నియంత్రణ కోల్పోయి ఉష్ణోగ్రత శరీరంలో ఉంటుంది 40'డిగ్రీ





**కల్హే ర్. 16.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

వడదెబ్బ అనేది వేసవి ఎండల వల్ల శరీర ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా పెరిగి, శరీరం చల్లదనాన్ని నియంత్రించలేని పరిస్థితి. ఇది ప్రాణాంతకం కావచ్చు, కాబట్టి ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి.ముందుజాగ్రత్తలు (ప్రివెంటివ్ మెజర్స్):నీరు, ద్రవాలు పుష్కలంగా తాగండి: రోజుకు 3-4 లీటర్లు నీరు, కొబ్బరి నీరు, మజ్జిగ, పల్లరసాలు, చెరుకురసం తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. డీహైడ్రేషన్ నివారించండి.ఎండలో ఉండకపోండి: మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య బయటకు వెళ్లవద్దు. గొడుగు, కవర్లు, తేలిక దుస్తులు ధరించండి.స్నానాలు: రోజుకు 2సార్లు చల్లని నీటితో స్నానం చేయండి. శరీరాన్ని తడిగా ఉంచండి.ఆహారం: కూల్‌గా ఉండే పండ్లు (దోసకాయ, పుచ్చకాయ, దానిమ్మ, అరటి), తక్కువ కారం-మసాలా ఆహారాలు తినండి. భారీ భోజనాలు మానండి. వ్యాయామం: తేలిక వ్యాయామాలు చేయండి, యోగా లేదా ధ్యానం ప్రాక్టీస్ చేయండి. మద్యం, కెఫీన్ తగ్గించండి.వడదెబ్బ తగిలితే మొదటి చికిత్స (ఫస్ట్ ఎయిడ్):వెంటనే చల్లని, నీడ ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి పడుకోబెట్టండి.దుస్తులు వదిలి, తడి గుడ్డ లేదా బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉంచండి. మెడ, ముఖంపై ఐస్ ప్యాక్ పెట్టండి.ద్రవాలు (కొబ్బరినీరు, ాాా) ఇవ్వండి, కానీ గుండెలు తడబడితే లేదా మైగ్రేన్ ఉంటే డాక్టర్ సలహా తీసుకోండి.లక్షణాలు తీవ్రంగా ఉంటే (తలతిరగడం, వాంతులు, గందరగోళం) వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లండి. **డాక్టర్ సూచనలు పాటించడం ఎందుకు ముఖ్యం** ః డయాబెటిస్, హై బీపీ ఉన్నవారు మందులు సక్రమంగా తీసుకోవాలి. వారికి ప్రమాదం ఎక్కువ.తీవ్ర లక్షణాల్లో హాస్పిటల్ చికిత్స (×ం ఫ్లూయిడ్స్, కూలింగ్) అవసరం. స్వయం చికిత్స చేయకండి, ఎప్పుడైనా డాక్టర్ సలహా తీసుకోండి.పిల్లలు, వృద్ధులు, బాహ్య కార్మికులు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు.ఈ జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బ సమస్యలు తగ్గుతాయి. ఏదైనా సందేహం ఉంటే దగ్గర్లోని డాక్టర్‌ను సంప్రదించండి.?వడదెబ్బ (హీట్ స్ట్రోక్) లక్షణాలువడదెబ్బలో శరీర ఉష్ణోగ్రత 104ళీఫీ (40ళీజ) పైకి పెరిగి, శరీరం చల్లదనాన్ని నియంత్రించలేకపోతుంది. ఇది ప్రాణాంతకం, వెంటనే చికిత్స అవసరం.?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హీట్ స్ట్రోక్ (వడదెబ్బ)/హీట్‌వేవ్‌ను 'స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్'గా ప్రకటించింది. దీంతో మరణించిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల వఞ-స్త్రతీఖ్ఞు పరిహారం (ాణ=ఖీ నుండి)అందిస్తారు.పరిహారంపొందేందుకుచేయవలసినవి:వెంటనే సమాచారం ఇవ్వండి: మరణం జరిగిన వెంటనే స్థానిక **లిరెవెన్యూ అధికారులు (తహసీల్దారు/ఎమ్మార్వో)**లికు సమాచారం అందించండి.పోస్ట్‌మార్టం తప్పనిసరి: మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం చేయించాలి. హీట్ స్ట్రోక్ కారణం నిర్ధారణ కావాలి.అవసరమైన డాక్యుమెంట్లు:పోస్ట్‌మార్టం రిపోర్టుఖీ×= (పోలీసు ఫిర్యాదు, అవసరమైతే)వాతావరణ శాఖ ధ్రువీకరణ (హీట్‌వేవ్ హెచ్చరిక ఉన్న రోజు)మరణ సర్టిఫికెట్, ఇతర గుర్తింపు పత్రాలుదరఖాస్తు: అన్ని పత్రాలతో స్థానిక వీ=ా (మండల రెవెన్యూ అధికారి) కార్యాలయంలో దరఖాస్తు చేయండి.విచారణ ఆమోదం: రెవెన్యూ అధికారులు క్షేత్ర విచారణ చేసి నివేదిక సిద్ధం చేస్తారు. అది డిస్ట్రిక్ట్ కలెక్టర్కు పంపి పరిహారం విడుదల చేస్తారు.ఎవరిని సంప్రదించాలి.స్థానిక వీ=ా/తహసీల్దారు (మొదటి సంప్రదించాల్సినవారు)డిస్ట్రిక్ట్ కలెక్టర్ కార్యాలయం (ఫాలో-అప్ కోసం)హైదరాబాద్‌లో ఉంటే: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం లేదా కలెక్టర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి.గమనిక: హీట్ స్ట్రోక్ లక్షణాలు (తీవ్ర వేడెక్కడం, తలతిరగడం) కనిపిస్తే వెంటనే 108 లేదా సమీప ఆసుపత్రికి తీసుకెళ్లండి. పరిహారం మరణాలకు మాత్రమే, చికిత్సకు ప్రత్యేక సహాయం ప్రకటించబడలేదు.తెలంగాణ రాష్ట్రంలో హీట్ స్ట్రోక్ (వడదెబ్బ) కారణంగా మరణాలకు రూ **.4 లక్షల పరిహారం** పొందడానికి అవసరమైన పత్రాలు ఇక్కడ ఉన్నాయి:తప్పనిసరి డాక్యుమెంట్లు:పోస్ట్‌మార్టం రిపోర్టు - ప్రభుత్వ ఆసుపత్రిలో చేసినది (హీట్ స్ట్రోక్ కారణం నిర్ధారణ కోసం).ఎఫ్. ఆర్. ఐ మరియు ఫైనల్ రిపోర్టు - స్థానిక పోలీస్ స్టేషన్ నుండి (పంచనామా సహా).డెత్ సర్టిఫికేట్ - స్థానిక రెవెన్యూ అధికారులు (ఎం. ఆర్. ఓ ) ఇచ్చినది.ఆధార్ కార్డు కాపీలు - మృతుడి మరియు వారసులది (జీరాక్స్).బ్యాంకు పాస్‌బుక్ వివరాలు - పరిహారం జమ చేయడానికి.కుటుంబ సభ్యుల డిక్లరేషన్ - మృతుని వారసులు అందించాలి.వాతావరణ శాఖ ధ్రువీకరణ - మరణ రోజు ఆ ప్రాంతంలో హీట్‌వేవ్/అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయని.గమనిక: మరణం తెలుసుకునిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వండి.. **అన్ని పత్రాలు సమర్థించి తహసీల్దార్ కార్యాలయంలో** దరఖాస్తు చేయండి. విచారణ తర్వాత కలెక్టర్ ఆమోదంతో నేరుగా బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతుంది.? సాధ్యమైనంత వరకు ఎండ దెబ్బ తగిలింది ముఖ్యం మనం మన కుటుంబం మనపై ఆధారపడి ఉంటుంది కావున అనర్థాలు జరగక ముందే జాగ్రత్తగా ఉండడం మంచిది.

# ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవి

**-ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి**

**-బొమ్మ రెడ్డి గూడెం సర్పంచ్ జైపాల్ నాయక్**



**అందోలు, ఏప్రిల్16, (ప్రజాజ్యోతి):**

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లు న్యాయపరమైనవని, వీరి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని బొమ్మ రెడ్డి గూడెం సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు. జోగిపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపేందుకు గురువారం స్వచ్ఛందంగా తరలివచ్చిన గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారుడు, బొమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ విద్యుత్ ఉద్యోగుల పక్షాన తన గళాన్ని వినిపించారు. విద్యుత్ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ప్రాణాలు సైతం కోల్పోతున్నారని అటువంటివారిని రెగ్యులరైజ్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రాత్రి పగలు అనే తేడా లెక్కచేయకుండా విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా కంటిమీద కునుకు లేకుండా పని చేసే ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని అన్నారు. ఆర్టిజన్ కార్మికుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆదుకోవాలని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో హక్కుల సాధన కోసం మళ్లీ పోరాటాలు చేయాల్సి రావడం శోచనీయమన్నారు. ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించే విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం దయా హృదయంతో వ్యవహరించాలని, వారిని రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టిజన్ కార్మికుల హక్కుల కోసం సాగుతున్నాయి ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైతే భవిష్యత్తులో ఆర్టిజన్ కార్మికుల పక్షాన ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటామన్నారు.

# తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి

**కల్హే ర్.16.ఏప్రిల్. ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ గృహ లబ్ధిదారుని గృహప్రవేశానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి నూతన గృహప్రవేశానికి రిబ్బన్ కత్తారించి . లబ్ధిదారునికి శుభాకాంక్షలు అందించడం జరిగింది. ఇంద్ధిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రభుత్వానికి రుణపడి ఉన్నామని మాలాంటి బీద బలహీన వర్గాలకు సహాయం అందించడం గొప్ప వరమని లబ్ధిదారులు తెలిపారు. డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉండి ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కలలు నిజం చేయడానికి ఇంద్రమ్మ గృహాలను నిర్మాణానికి ప్రతి ఒక్కరికి ఈ ఇళ్లు లేనివారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉద్దేశంతోనే ఇందిరమ్మ గృహాలను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నూతన గృహప్రవేశ సందర్భంగా పాల్గొన్న నాయకులు భూరుకుల పోచయ్య గైని దేవి దాస్.మలదొడ్డి తుకారాం.సర్పంచ్ కోడి గంగారాం. ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్.. కో ఆప్షన్ మాజీ మెంబర్ సర్దార్. మరియు మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ ఫహీం. కల్హేర్ మండల వార్డు సభ్యులు మరి స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పాంబండ అంగన్వాడీకి ఫ్యాన్లు,లైట్లు అందజేత,,

**- చిన్నారుల సమస్యకు పరిష్కారం**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**

శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో వేసవి కాలంలో ఫ్యాన్లు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అక్క మల్ల మైసయ్య యాదవ్.వెంటనే ఫ్యాన్లు, లైట్లు,వైరింగ్ సామగ్రిని అందజేసి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్, చిన్నారులు తమ ఇబ్బందిని గుర్తించి వెంటనే పరిష్కారం కల్పించిన మైసయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వడ్ల నరసింహాచారి,పెద్ద వల్ల కృష్ణ,కుమ్మరి దశరథ,నిజని దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం విజయవంతం

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య**

రాయికోడ్ ఏప్రిల్16 (ప్రజాజ్యోతి): ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక



కార్యక్రమంలో భాగంగా గురువారం రాయికోడ్ మండలంలోని రైతు వేదికలోమండలస్థాయిసమావేశంఘనంగా నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు.కొంతమంది లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను పంచుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జగదీష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామని చెప్పారు. మార్చి 6 నుంచి 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని, ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ, ఈ వారం రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచులకు సూచించారు.ఎమ్మార్వో ఆశాజ్యోతి మాట్లాడుతూ, సివిల్ సప్లైస్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం పంపిణీ పూర్తయిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈజీఎస్ కింద పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాల పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్పంచులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, తహసీల్దార్ ఆశాజ్యోతి, డా. నవనీత్,ఎంపీఓ, సర్పంచులు, ఉప సర్పంచులు శివకుమార్, లక్ష్మణ్, గురుదాస్, మొగులయ్య, సంగారెడ్డి, మనోహర్ రావు, నాగేశ్వరరావు, మారుతి, ఊర్మిళ, శ్రావణి, మండల సమాఖ్య ప్రతినిధులు,అధికారులు,మహిళలు, రైతులు మరియు మండల ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీఈఓ జన్మదిన వేడుకలు

కొల్చారం (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 16 : పిఎసి ఎస్ సీఈఓ పార్థిగారి కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండల కేంద్రమైన కొల్చారం లో బస్టాండ్ స్వీట్ హౌస్ వద్ద స్నేహితులు, పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. వేడుకలలో సంఘమేశ్వర్, సంజీవ్ రావు, చెన్నయ్య,చౌరి గారి చిన్న రాములు, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, వై ఎస్,చంద్ర శేఖర్, సంతోష్,అనిల్, శ్రీధర్,భాస్కర్, నజీర్, శ్రీశైలం, రాయగిరి, శేకులు, నాగరాజు, వై కృష్ణ, సత్యనారాయణ, కృష్ణ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ విభజనను భారత్-పాక్ విభజనతో పోల్చడమా

**తేజస్వి సూర్యపై నామ రవికిరణ్ నిప్పులు**

జహీరాబాద్, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ నేతలు మరోసారి తమ అక్కసును వెళ్లగక్కారని బీఆర్‌ఎస్ నాయకుడు నామా రవికిరణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటు సాక్షిగా తెలంగాణ ఆవిర్భావంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ విభజనను భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమేనని రవికిరణ్ మండిపడ్డారు. తెలంగాణ లక్షలాది మంది ప్రజల సుదీర్ఘ పోరాటం, ఎంతోమంది బలిదానాల ఫలితం. అలాంటి పవిత్రమైన ఉద్యమాన్ని కించపరచడం బీజేపీ నాయకు లకు అలవాటుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సభలో ఉన్న తెలంగాణకు చెందిన ఎనిమిది మంది బీజేపీ



ఎంపీలు, తమ ప్రాంతాన్ని అవమానిస్తుంటే మౌనంగా ఉండటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కనీసం తోటి ఎంపీని అడ్డుకోవడంలో లేదా తప్పును సరిదిద్దడంలో వారు విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని నామా రవికిరణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటును తక్కువ చేసి మాట్లాడటం అంటే.. ఇక్కడి ప్రజల ఆకాంక్ష లను, అమరవీరుల త్యాగాలను అవమానించడమే. బీజేపీ తన వైఖరిని మార్చుకోక పోతే ప్రజలే బుద్ధి చెప్తారని నామ రవికిరణ్ పేర్కొన్నారు.

# హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం

**-కార్మికులంతా ఏకతాటిపై నడవాలి-జోగిపేట డివిజన్ కార్మికుల పోరాటం అభినందనీయం**

**-యూనియన్ల నాయకులు వెనకడుగు వేస్తే పుట్టగతులుండవ్**

**-ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ స్వామి, కన్వీనర్ షాదుల్**



అందోలు, ఏప్రిల్16 (ప్రజాజ్యోతి): ఆర్టిజన్ కార్మికుల హక్కుల సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం జరుగుతోందని ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ బి.ఎన్. స్వామి, కన్వీనర్ షాదుల్ లు అన్నారు. జోగిపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట 9వ రోజు కొనసాగుతున్న ఆర్టిజన్ల నిరవధిక సమ్మె కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. హక్కుల సాధన కోసం మనమంతా ఏకతాటిపై నడవాలని ఒకే మాట ఒకే నినాదం పేరుతో పోరాటం కొనసాగాలన్నారు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలనే పూర్తిచేయాలని మనం కోరుతున్నాం. మనకు న్యాయబద్ధంగా రావాల్సిన హక్కులనే అడుగుతున్నాం. తప్ప ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న కార్మికులంతా ఏకతాటిపై ఉండాలన్నారు. అక్కడక్కడ కొంతమంది యూనియన్ నాయకులు పోరాటాన్ని అనగదొక్కేందుకు లాలూచీ పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. అటువంటి వారికి పుట్టగతులు ఉండవన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడి వెనకడుగు వేస్తే మనకు న్యాయంగా రావాల్సిన హక్కులు దక్కమన్నారు. ఆర్టిజన్ కార్మికుల హక్కుల కోసం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న జోగిపేట డివిజన్ కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ నిరవధిక సమ్మె మొదలై తొమ్మిది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉందని, ఇది ఎంత మాత్రం అర్థించదగ్గ విషయం కాదన్నారు. ఆర్టిజన్ల హక్కులను కాలరాసేందుకే ప్రభుత్వం యూనియన్ నాయకులతో చేయాల్సిన సంప్రదింపుల విషయంలో కాలయాపన చేస్తుందన్నారు. ఏది ఏమైనా ఆర్టిజన్ కార్మికుల హక్కులు సాధించే వరకు సమ్మె కొనసాగుతుందని, రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

# జహీరాబాద్ అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయండి

**- సీడీఎంఏ శ్రీదేవికి మున్సిపల్ చైర్మన్ యూనూస్ విన్నపం**

జహీరాబాద్, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్): జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు నిధులను వెంటనే విడుదల చేయాలని జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనూస్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని మున్సిపల్ పరిపాలన సంచాలకుల కార్యాలయంలో కమిషనర్ టి.కె. శ్రీదేవిని ఆయనవైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, వినతిపత్రాన్ని అందజేశారు. యుఐడిఎఫ్ పథకం కింద జహీరాబాద్ మున్సిపాలిటీలో 65 రకాల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం గతంలోనే రూ.18.70 కోట్లు మంజూరు చేసింది ఇప్పటికే 16 పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ, నిధుల విడుదల మరియు చెల్లింపు విధానంపై స్పష్టత



లేకపోవడంతో కాంట్రాక్ట్ ఏజెన్సీలు పనులు ప్రారంభించడానికి వెనుకాడు తున్నాయని చైర్మన్ వివరించారు. నిధుల విడుదల చెల్లింపు యంత్రాంగంపై తక్షణమే స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని, తద్వారా నిలిచిపోయిన పనులు త్వరిత గతిన ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు.పనులు ఆలస్యం కావడం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని శ్రీదేవిని కోరారు. దీనిపై స్పందించిన సీడీఎంఏ శ్రీదేవి. నిధుల విడుదల పనుల పురోగతిపై సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ యూనూస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో మున్సిపల్ కౌన్సిలర్లు వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి జాంగిర్, జమీల్, అక్రమ్ తదితరులు ఉన్నారు.

# అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:
నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రజల కోసం నిర్మిస్తున్న అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. గురువారం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పార్కును సందర్శించిన ఆయన, జరుగుతున్నపనుల పురోగతిని క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యానికి చెక్ పెట్టేందుకు పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పార్కులో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు, విస్తృత పచ్చదనం ఏర్పాటుతో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఆయన, ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు వ్యాయామం చేయడానికి, కుటుంబ సభ్యులతో సేదతీరడానికి ఈ పార్కు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో వివిధ రకాల మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణానికి కొత్త అందం తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, రామచందర్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుఖాన్, మహేష్ చౌహాన్, సుబూర్, నాయకులు గంగారెడ్డి, సంగ్రామ్, మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

**-సిఆర్టి అనిత సంస్మరణ సభలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్**

**-అనిత కుటుంబానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ రూ.1,30,000 ఆర్థిక సాయం**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
సంగారెడ్డి:కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ కేజీబీవీలో సిఆర్టీ గా పనిచేసే అనిత మృతి చెందగా..గురువారం రోజు సంగారెడ్డి లోని కేకే భవన్ లో అనిత సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్‌మాట్లాడుతూ.. ఇటీవల న్యాల్కల్ కేజీబీవీలో భౌతిక శాస్త్ర సిఆర్టి గా పనిచేస్తున్న టీచర్ అనిత నైట్ డ్యూటీలో అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయి, హాస్పిటల్లో చేరి వైద్యం పొందుతూ చనిపోవడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఆర్థికంగా కొంత ఆసరా ఇవ్వడం కోసం జిల్లా టీఎస్ యుటిఎఫ్ కమిటీ పూనుకొని, రూ.1,30,000 లు ఉపాధ్యాయుల ద్వారా విరాళాలు సేకరించి సహాయం చేయడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యత కూడా తీసుకోకుండా దశాబ్దాలుగా సేవ చేసిన ఒక ఉపాధ్యాయురాలికి ఉద్యోగ భద్రత లేకపోవడం, కనీస వేతనాలు ఇవ్వకపోవడం, చనిపోయిన సందర్భంలో అంత్యక్రియల ఖర్చులు, ఎక్స్‌గ్రేషియా చెల్లించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని విధి నిర్వహణలో చనిపోతున్న కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, 20వేల అంత్యక్రియల ఖర్చులు ఇవ్వాలన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులకు బేసిక్ పే, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి, కేజీబీవీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కె విశాలాక్షి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్, ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి .సాయి తేజ, వి. అనురాధ, పి ప్రసన్న కేజీబీవీ విభాగం జిల్లా కన్వీనర్ రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు టి.స్వప్న కేజీబీవీ ఉపాధ్యాయులు, అనిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయండి

**బిజెపి మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**





అల్లాదుర్గం ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):
అల్లాదుర్గం.. అల్లాదుర్గ్ మండల కేంద్రంగా నూతన అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయంలో వేరువేరుగా వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌగోళికంగా, పరిపాలనపరంగా అల్లాదుర్గం మండలం టేక్మాల్, పెద్ద శంకరంపేట్, రేగోడ మండలాలకు సమాన దూరంలో ఉండి పరిపాలనపరంగా, రాకపోకలు, పరస్పర సంబంధాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. 2009లో పునర్విభజన లో అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవసరం ఉన్న అది జరగలేదని, అప్పటినుండి ఈ ప్రాంత ప్రజల్లో నూతన అసెంబ్లీ ఏర్పాటు కావాలని ఆకాంక్ష నెలకొని ఉందని పేర్కొన్నారు. కొన్ని మండలాలు మెదక్ ,సంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్నందున పరిపాలపరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇప్పటికే సబ్ డివిజన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయని, ఈ ప్రాంత ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం అల్లాదుర్గం కేంద్రంగా రేగోడు, పెద్ద శంకరంపేట్, టేక్మాల్ మండలాలతో, తో పాటు వట్టిపల్లి మండలాన్ని కలుపుకొని కొత్త నియోజకవర్గ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కాల రాములు, బీజేవైఎం నాయకులు రమేష్, బాలరాజ్, సత్యనారాయణ తదితరులున్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు.... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, ఏప్రిల్ 16:--
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా,టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో సివిల్ సప్లై స్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్ హెచ్ జి మహిళలు సహకరించాలని కోరారు. ఈజీఎస్ కింద చేపట్టిన పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి కొత్త భవనాల పనులు వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా ఆయా సర్పంచులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆరెడిఓ పిడి జిఎం తుల్జా నాయక్ , ఎంపీడీవో శ్రీనివాస్ , తహసిల్దార్ రవికుమార్ ,ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ కోసం మొబైల్ నంబర్ అప్డేట్ తప్పనిసరి

**-శివ్వంపేట మండల వ్యవసాయ అధికారిని లావణ్య**






**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**యూరియా బుకింగ్ కోసం మొబైల్ నంబర్ అప్డేట్ తప్పనిసరి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని లావణ్య అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల సరఫరాలో పారదర్శకతను పెంచేందుకు రైతుల మొబైల్ నంబర్ ఆధారంగా యూరియా బుకింగ్ యాప్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవల పలువురు రైతులు తమ మొబైల్ నంబర్లు మార్చుకున్న నేపథ్యంలో,యాప్‌లో నమోదైన పాత నంబర్ల కారణంగా యూరియా బుకింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ సమస్యలను నివారించేందుకు రైతులు తమ ప్రస్తుత మొబైల్ నంబర్లను వెంటనే అప్డేట్ చేసుకోవాలని సూచించారు.మొబైల్ నంబర్ అప్డేట్ చేయించుకోవడానికి రైతులు తమకు సమీపంలోని రైతు వేదికను సంప్రదించి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ వద్ద వివరాలు నమోదు చేయించుకోవాలి అని,ఫార్మర్ రిజిస్ట్రేషన్,యూరియా బుకింగ్ యాప్‌లో కొత్త మొబైల్ నంబర్ నమోదు చేయించుకోవాలి.అధికారులు తెలిపిన ప్రకారం, సరైన మొబైల్ నంబర్ నమోదైతేనే యూరియా బుకింగ్ సక్రమంగా జరుగుతుంది అన్నారు,భవిష్యత్తులో ఎరువుల సరఫరా,ఇతర సమాచారాన్ని అందుకోవడానికి మొబైల్ నంబర్ కీలకంగా ఉంటుంది. అందువల్ల శివంపేట మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ నెల 20వ తేదీ లోపు తమ మొబైల్ నంబర్లను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య కోరారు.

## గూడూరు శ్రీగురుపీఠంలో విశేష పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:**శివ్వంపేట మండలంలోని గూడూరు శ్రీగురుపీఠం మరో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతోంది. గురువారం శ్రీదత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయినాథునికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించగా, అనంతరం సాయినాథునికి అభిషేకం,అష్టోత్తర అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలు గురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి,ఆశిష్ తివారి ఆధ్వర్యంలో కన్నుల పండుగలా నిర్వహించారు.షోడోపచార పూజ ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు,దాతల పేర్లతో గోత్రనామాలతో సంకల్ప పూజ చేశారు.అనంతరం శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయత గురుపరంపరదత్తావతారులదేవాలయంలోప్రత్యేక పూజలు,మంగళహారతి సమర్పించారు.మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబా మధ్యాహ్న హారతి,సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి,రాత్రి 8:30 గంటలకు షేజ్ హారతి నిర్వహించారు.భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ప్రతిరోజూ భజన కీర్తనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు గురుపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్,జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, కొంతాన్‌పల్లి సత్యనారాయణ గౌడ్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

**వాక్సెన్ యూనివర్సిటీ, సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీజీపీ**

**ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ మెలకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్**







**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాలుగో రోజు (ఏప్రిల్ 16) వాక్సెన్ యూనివర్సిటీ, సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్ హాజరైనట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజుల పాటు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన తప్పనిసరి అని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరిస్తూ, డ్రైవర్ ముందుగా తన వాహనం పరిస్థితి గురించి తెలుసుకుని ఉండాలని, ప్రయాణించే రహదారి పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వాహనాన్ని ఎంత వేగంగా నడుపుతున్నామన్నది కాదు, ఆ వేగాన్ని నియంత్రించగలగడం ముఖ్యమని అన్నారు. అజాగ్రత్తగా వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, డ్రైవింగ్ సమయంలో పూర్తి ఏకాగ్రతతో ఉండాలని, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నివారించాలని సూచించారు. విశ్రాంతి లేకుండా నిరంతరం డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. డ్రైవింగ్‌లో ఎంత నైపుణ్యం ఉన్నా ఎదుటివారి తప్పిదాల వలన కూడా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, కాబట్టి డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ఎవరూ అతీతులు కాదని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని అన్నారు. అతివేగం క్షణిక ఆనందాన్ని కలిగించినప్పటికీ, ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. గమ్యాన్ని చేరుకోవడం ఎంత ముఖ్యమో, సురక్షితంగా చేరుకోవడం అంతకంటే ముఖ్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేసే వ్యక్తులను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాహ్ వీర్ పథకం ఒక ముఖ్యమైన రోడ్డు భద్రత కార్యక్రమమని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే (గోల్డెన్ అవర్ -- మొదటి 60 నిమిషాలు) బాధితుడికి సహాయం చేసి ఆసుపత్రికి చేర్చిన వ్యక్తిని "రాహ్ వీర్" అని పిలుస్తారని చెప్పారు. అటువంటి వ్యక్తులకు ప్రభుత్వం తరఫున రూ. 5,000 వరకు నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదం లేదా హార్ట్ అటాక్ జరిగినప్పుడు కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. అనంతరం నేను ట్రాఫిక్ నియమాలను పాటిస్తాను అని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ మహిళా కానిస్టేబుల్ ఇందిరా, డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ ఎలా చేయాలి, రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలి అనే విషయాలను స్పష్టంగా, సులభంగా అర్థమయ్యేలా వివరించారు.వాక్సెన్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ సేఫ్టీ హెల్మెట్ గురించి యాజమాన్యం వివరిస్తూ, ప్రమాదం లేదా అనుకోని పరిస్థితుల్లో హెల్మెట్‌లో అధిక ఉష్ణోగ్రత (హీట్) ఉత్పత్తి అయితే సెన్సార్ ఆక్టివేట్ అయ్యి హెల్మెట్ చల్లబడే విధంగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం చేరే విధంగా ఇది పనిచేస్తుందని, ప్రమాదం జరిగిన సమయంలో వాహనం వేగం ఎంత ఉందో కూడా నమోదు అవుతుందని చెప్పారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎస్ఓఎస్ (ఎస్ ఓ ఎస్ ) సౌకర్యం కూడా ఇందులో కల్పించబడిందని తెలిపారు.బస్సుల్లో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, పొగ గుర్తించిన వెంటనే సెన్సార్ ఆక్టివేట్ అయ్యి పొగను బయటకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అగ్ని ప్రమాదం సమయంలో ప్రయాణికులు సులభంగా బయటపడేందుకు ఆటోమేటిక్ గ్లాస్ బ్రేకింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో వాక్సెన్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లూరు రామకృష్ణ వర్మ, డైరెక్టర్ సెక్యూరిటీ శశికాంత్ ఉపాధ్యాయ్ (రిటైర్డ్ ఐజీ), డీన్ -- స్కూల్ ఆఫ్ లా డా. ఎ. శ్రీలత, డీన్ -- స్కూల్ ఆఫ్ సైన్స్ డా. దయాశంకర్, అసోసియేట్ డీన్ డా. బ్యూటీ పాండే, రిజిస్ట్రార్ శ్రీ అభిజీత్ శిరోద్కర్, డీన్ -- ఆర్కిటెక్చర్ సోనియా గుప్తా, హెడ్ ఆఫ్ సెక్యూరిటీ డా. ఏవీఎస్ శ్రీధర్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్,

ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ఐ రాజేష్ నాయక్, కావేరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం




**అల్లాదుర్గం ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ లో భాగంగా మండల స్థాయి సమావేశాన్ని గురువారం అధికారులు నిర్వహించారు. ముందుగా జయహే తెలంగాణ పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ముఖ్యమంత్రి గారి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ శేషారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్, సీఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఏవో రాజేష్ కుమార్, ఎంపీ ఓ ప్రభాకర్, అల్లాదుర్గం సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు వీరన్న, శంకర్ నాయక్, రవి, మచ్చేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి దిశానిర్దేశం-ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 15:**
వెల్దుర్తి మండలంలో ప్రజా పాలనను మరింత బలోపేతం చేసే దిశగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. గురువారం రైతు వేదిక వేదికగా ఎంపీడీఓ ఉమాదేవి ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రాష్ట్ర గీతంతో ప్రారంభమైన ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు ప్రజలకు వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని స్పష్టంగా వివరించారు.రైతు రుణ మాఫీ నుంచి రైతు బీమా వరకు, ఇందిరమ్మ ఇళ్ల నుంచి వడ్డీ లేని రుణాల వరకు, కొత్త రేషన్ కార్డులు, పాసుపుస్తకాలు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు వంటి కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఇక కొత్త పథకాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ కుటుంబ భీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన విస్తరణ, ప్రతిభావంతులకు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయం వంటి కార్యక్రమాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం అర్హులకు చేరేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.గ్రామాభివృద్ధి అంటే ప్రజల భాగస్వామ్యమే బలం అంటూ పరిశుభ్రత, విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై రాజు, ఏఓ ఝాన్సీ, ఎంఈఓ బుచ్చ నాయక్, ట్రాన్స్కో ఏఈ పెంట్య నాయక్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఒ రాజు, ఐకేపి ఏపిఎం సుభాష్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరతతో సీడ్స్ పరిశ్రమలపై భారం

**- గ్యాస్ ఇబ్బందులతో పరిశ్రమకు తప్పని తిప్పలు**
**- రానున్న రోజుల్లో కొన్ని పరిశ్రమలు మూసివేసే అవకాశాలు**
**- పరిశ్రమలలో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికులు వినతిరిగి వెళ్ళిపోతున్నారు**
**- పరిశ్రమకు కావాల్సిన కమర్షియల్ సిలిండర్ తీసుకోవాలంటే 12000 రూపాయలు అయినా దొరకడం లేదు అంటున్న పరిశ్రమల యజమాన్యాలు - సీడ్స్ పరిశ్రమలో ఒక కిలో వెనక 40 రూపాయలు ఎక్కువైనట్లు సమాచారం**
**- వచ్చే వర్షాకాలం నాటికి రైతులపై భారీగానే భారం పడనుంది**



**మనోహరాబాద్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ):**
మెదక్ జిల్లా మనోహర మండలంలోని రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబడుతున్న సీడ్స్ పరిశ్రమలకు గ్యాస్ కొరతతో భారం పడనుందని సీడ్స్ పరిశ్రమ యజమాన్యాలు దిగులు చెందుతున్నారు. గ్యాస్ కొత్తతో ఇతర రాష్ట్రం నుంచి వచ్చి పని చేసుకుంటున్న కార్మికులు తిరిగి వెనుతిరిగి వెళ్ళిపోతున్నారు. పరిశ్రమలో గ్యాస్ ఉన్నట్లయితే సీడ్స్ ని డ్రై చేసి దాంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా చూసేవారమని సీడ్స్ పరిశ్రమ యజమాన్యాలు బాధపడుతున్నారు. గ్యాస్ కొరతతోనే ఇతర రోడ్లపై విత్తనాలు ఎండ పెట్టాల్సి వస్తుందని ఎప్పుడు వర్షం వచ్చినా ఏం జరుగునో అన్న ఇబ్బందులతో పరిశ్రమలను నడుపుతున్నామని యజమాన్యాలు గుర్తు చేస్తున్నారు. సీడ్స్ సంబంధించి మొక్కజొన్నలు ఎక్కువగా స్టాక్ పెట్టుకొని సీజన్ టైమ్ వస్తున్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలు పరిశ్రమల యజమాన్యాలు ఆవేదన చెందుతున్నారు. వచ్చే వర్షాకాలానికి రైతులకు సీడ్స్ అమ్మాలంటే కిలో వెనక 40 రూపాయలు పెరిగే అవకాశాలు ఉన్నాయని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. ఇలా అయితే నిరుపేద రైతు విత్తనాలు కొనాలా లేదా అనే ఆలోచన పడి ఉన్న వ్యవసాయం కాస్త పక్కకు పెట్టే అవకాశాలు ఉండొచ్చని సమాచారం. ప్రభుత్వం చొరవ చూపి పరిశ్రమలకు గ్యాస్ అందించేలా బాధ్యత చేపట్టాలని సీడ్స్ పరిశ్రమ యజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఒక కమర్షియల్ సిలిండర్ కొనాలంటే 12000 రూపాయలు పెట్టిన దొరకడం లేదని శోభతో కోట్లాది రూపాయలు పెట్టి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీడ్స్ పరిశ్రమ యజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గరీబ్ పంచాయతీ మనోహరాబాద్

**- కింద కూర్చొని బాడీ మీటింగ్**
**- సర్పంచికి పలుమార్లు వార్డు సభ్యులు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు**



**మనోహరాబాద్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ):**
మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామపంచాయతీ గరీబ్ పంచాయతీగా మారిందని పలు వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి ఫర్నిచర్ లేకుండా కింద కూర్చున్న బెట్టి వార్డు సభ్యులను బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడమేందని ప్రశ్నిస్తున్న ఇప్పటివరకు ఎలాంటి ఫర్నిచర్ లేకుండానే కాలం గడిపేస్తున్నారు. పంచాయతీలో నిధులు లేక నా లేదా ఉండి ఎలా డ్రా చేయాలనే విషయం మీద అంశాల అనే అనుమానాలు వార్డు సభ్యులకు కలుగుతున్నాయని పలు వార్డు సభ్యులు మీడియాతో గోడు వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రోటోకాల్ పాటించి వార్డు సభ్యులకు గౌరవం ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే జిల్లా కలెక్టర్కు డిపిఓ కు ఫిర్యాదు చేస్తామని వార్డు సభ్యులు హెచ్చరిస్తున్నారు. వార్డు సభ్యులకే మర్యాద లేనప్పుడు పంచాయతీకి వచ్చిన వారికి గ్రామ సర్పంచ్ ఎలా గౌరవిస్తాడు తెలుపాలంటూ వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్కి చిత్తశుద్ధి ఉంటే వార్డు సభ్యుల పట్ల గౌరవం గుండి ఫర్నిచర్ కుర్చీలు వేసి గౌరవించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# గర్భిణీ స్త్రీలకు 'మాతృదేవోభవ' న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**--నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** శివ్వంపేట మండలంలోని దొంతి,గుండ్లపల్లి,కొంతన్పల్లి,దంతన్పల్లి,పోతుల బొగుడ, ఉసిరికపల్లి,మల్లుపల్లి తండా,శభాష్పల్లి,మగ్దూంపూర్, గంగాయిపల్లి గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు సుమారు 100 'మాతృదేవోభవ'న్యూట్రిషన్ కిట్లను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్,రాజన్న ఫౌండేషన్ చైర్మన్ ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండటం అత్యంత ముఖ్యమని,గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి,శిశువు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని,వారి ఆరోగ్య సంరక్షణ మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని,అవసరమైన వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గర్భిణీ స్త్రీలకు పండ్లు,జ్యూస్ అందజేసిన దొంతి గ్రామ ఉపసర్పంచ్ భవనగారి శ్రీనివాస్ను ఆవుల రాజిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచులు మౌనిక,లక్ష్మి,మమత, పిల్లుట్ల సర్పంచ్ మురళి,యాదగిరి,సాయిలు,ఉపసర్పంచ్లు భవనగారి శ్రీనివాస్,ప్రవీణ్,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

